# బిజెపి అంతిమ లక్ష్యం కార్పోరేట్లకు దోచి పెట్టడమే!

సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి




మెయిన్‌లో


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 03 జులై, 2025 | పేజీలు : 08


# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/నర్సాపూర్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంబాద్ గ్రామానికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి భూమి పూజ చేశారు. సందర్భంగా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంబాద్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగాఅర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నియో జకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఇబ్రహీంబాద్ గ్రామంలో ఇందిరమ్మ



ఇండ్లకు భూమి పూజ అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడ తలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు నర్సా పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధ వారం మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇబ్ర హీంబాద్ గ్రామానికి ప్రభుత్వం నుంచి మంజూరైన ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి భూమి పూజ చేశారు. సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడు తూ ఇబ్రహీంబాద్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని గ్రామస్తులకు ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా అడుగులు వేస్తూ ఇందిరమ్మ రాజ్యం రావాలి అనేదే ఇందిరమ్మ కళను నెరవేరుస్తు ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరాఠి యాద గౌడ్, నాయకులు రామా గౌడ్, బీమ్, నర్సింలు , నరేష్ , రాజా గౌడ్, ఉపాధ్యక్షులు హరిజన రాజు, దాడిగి అర్జున్, మాజీ ఎంపీటీసీ మేఘమాల కిషన్, అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ యాదవ్,

పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు. అడుగులు వేస్తూ ఇందిరమ్మ రాజ్యం రావాలి అనేదే ఇందిరమ్మ కళను నెరవేరుస్తు ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మరాఠి యాద గౌడ్, నాయకులు రామా గౌడ్, బీమ్, నర్సింలు, నరేష్, రాజా గౌడ్, ఉపాధ్యక్షులు హరిజన రాజు, దాడిగి అర్జున్, మాజీ ఎంపీటీసీ మేఘమాల కిషన్, అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గ్రామస్తులు తదితరు పాల్గొన్నారు.

# పాశమైలారం దుర్ఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:** జిల్లాలోని పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమలో జరిగిన జరిగిన ఘోర దుర్ఘటన స్థలాన్ని బుదవారం మంత్రి దామోదర్ రాజనర్సింహ మరోసారి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,ఎస్పీ పరితోష్ ఫంకజ్ లతో కలిసి పరిశీలించారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ చేపట్టిన సహాయ చర్యలను అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను త్వరగా పూర్తి చేయాలని మంత్రి సందర్భంగా ఆదేశించారు. అనంతరం పరిశ్రమలో జరిగిన ఘోర దుర్ఘటనలో బాదితుల కోసం ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించారు. దుర్ఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం తరపున బాదితులకు పూర్తి న్యాయం చేస్తామని భరోసా ను ఇచ్చారు. బాదితుల తరపున వచ్చిన వారి కుటుంబ సభ్యులకు భోజన వసతి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సాయి రెడ్డిపల్లి ,రెడ్లవాడ, గ్రామాలను వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సాయి రెడ్డి పల్లి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పిల్లలు అది నెక్కొండ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న వారి డ్రస్సులు చూసి ఇంత పెద్ద పిల్లలను ఈ పాఠశాలలో ఎందుకు తీసుకున్నావాని అంగన్వాడి టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సందర్శించి పాఠశాల భవనం శిధిలావస్థలో ఉండడం చూసి వెంటనే సంబంధిత అధికారులు కొత్తగా భావన నిర్మించాలని దానికి కావలసిన ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రెడ్లవాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులను వారి గురువులు చెప్పిన పాఠాలను మరో మారు అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయగా ఇంగ్లీష్ మీడియం చదువుతున్న పిల్లలు ఏం చెప్పలేకపోయారు, దీంతో సంబంధిత ఇంగ్లీష్ మాస్టర్ పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు .ప్రభుత్వం బడులలో నాణ్యమైన విద్యను అందించాలని అందుకోసం విద్యార్థులను తమదైన విధానంతో అర్థమయ్యేలా ఇంగ్లీష్ బోధన చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వం పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా వండుతున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద. సాయి రెడ్డిపల్లి రెడ్లవాడ మండలంలోని పలు గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాలను ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆమె అన్నారు.అంగన్వాడి సెంటర్లు ,ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లను ఆమె తనకి చేశారు. కలెక్టర్ వెంటా నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రాం రెడ్డి, నెక్కొండ తాసిల్దార్ వేముల రాజకుమార్, నెక్కొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ రత్నమాల, పలు శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# మండలంలో కలెక్టర్ సూడిగాలి పర్యటన



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/రేగోడ్:రేగోడ్ సైబర్ నేరాల పై మోడల్ పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ పోచయ్య బుధవారం అవగాహన కల్పించారు మొబైల్ ఫోన్లలో బ్యాంకు లింకేజీలు పీఎం కిసాన్ వెరిఫికేషన్ అంటూ వస్తున్న లింకులను ఓపెన్ చేయవద్దని అన్నారు బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాం అంటూ ఓటిపి చెప్పవద్దని అన్నారు వర్షాకాలం నీరు ఎక్కువగా నిలిచే గుంతలలోకి వెళ్ళవద్దని విద్యుత్ స్తంభాలకు తాకవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ సిబ్బంది ఉన్నారు

# మహిళపై అత్యాచారం... వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాపక్షం/పాపన్నపేట:ఓ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మెదక్ కు చెందిన ఓ మహిళకు (28) కు ఒక కూతురు ఉంది. కాగా కొన్నేళ్లుగా తన భర్తకు దూరంగా ఉంటుంది. కొన్ని రోజుల క్రితం సంగారెడ్డి జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్న తన చెల్లెలి వద్దకు వెళ్లింది. మంగళవారం సాయంత్రం తిరిగి మెదక్ వచ్చేందుకు బయలు దేరగా ఆమె చెల్లెలి భర్త ఆమెను బైక్ పై ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో ఏడుపాయల అటవీ ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె అతని నుండి తప్పించుకుని అక్కడి నుండి ఇంటికి వెళ్ళిపోయి విషయాన్ని ఇంట్లో వారికి తెలిపింది. బాధిత రాలి ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బిజెపి నాయకులు



ప్రజాపక్షం/మనోహరాబాద్:తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్ రామచందర్ రావు ను బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మెదక్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్ మనోహరాబాద్ మండల బిజెపి నాయకులు పురం మహేష్ ముదిరాజ్ తో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న పాలన పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు.మూడు నెలల రేషన్ బియ్యం ఒకే నెలలో పంపిణీ చేసి ప్రజల మనసుల్లో ఆరాధ్య దైవం అయ్యారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజలు,ముఖ్యంగా యువత బిజెపి వైపై ముగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచారం గ్రామ మాజీ సర్పంచ్ , రాష్ట్ర మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్ లతోపాటు పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 4న రాజ్యాంగ పరిరక్షణ సభ

## టిపిసిసి వైస్ చైర్మన్ నవాబ్ ముజాహిద్



ప్రజాపక్షం/గజ్వేల్:ఈ నెల 4న హైదరాబాద్ లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సభను విజయవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నవాబ్ ముజాహిద్ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన బుధవారం గజ్వేల్ లో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సత్ఫలితాలు ఇస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షులు ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ నిర్వహించిన ఈ సమావేశానికి తక్కువ సమయంలో ఇంత మంది కార్యకర్తలు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడి పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన అనుభూతి కలుగుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సమాన హక్కు లుంటాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాగా ప్రజా పాలన ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఏర్పాటు చేసుకోగా, వారి సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బిఆర్ఎస్ పెద్దలు ప్రజలను తప్పుదోవ పట్టించగా, వారి సంపూర్ణ ఆశీస్సులతో మనుగడ సాగిస్తున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురాలని, తెలంగాణలో ప్రాముఖ్యత గలిగిన గజ్వేల్ నియోజకవర్గంలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. తనకు మెదక్ పార్లమెంట్ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలుపగా, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూం రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ కోసం 17న రైల్ రోకో



ప్రజాపక్షం/గజ్వేల్:సిఎం రేవంత్ రెడ్డి మాటలను బిసి వర్గాలు నమ్మే పరిస్థితి లేదని, బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ప్రధాని వద్దకు అఖిల పక్ష కమిటీని తీసుకెళ్తానని చెప్పి తప్పించుకోవడం పట్ల విమర్శించారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలిస్తుండగా, ముందుగా బిసి రిజర్వేషన్ ప్రకటించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున 45 శాతం రిజర్వేషన్ ఇస్తామని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చెప్పడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి లు బిక్షం ఎత్తుకోవడం లేదని, మీ రిజర్వేషన్లు బిసి లకు అవసరం లేదని ఆక్షేపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు ప్రకటించాలని, కామారెడ్డిలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రమాణం ఎలా మర్చిపోతారని నిలదీశారు.బిసి రిజర్వేషన్ల అమలుకు జులై 17న ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో రైలు రోకో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రైల్వే లైన్ల పైకిబిసి వర్గాలు భారీగా తరలి రావాలి పిలుపు నిచ్చారు. సిఎం రేవంత్ రెడ్డిని బిసిలు అసలే నమ్మరని, బిసి వర్గాలకు చెందిన నాయకులు బిసిరిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గు చేటనిఅన్నారు.కాంగ్రెస్ప్రజాపాలనలోపథకాలన్నీ కాంగ్రెస్పార్టీ కార్యకర్తలకు వర్తింపజేస్తున్నట్లువివరించారు.

# దుర్గమ్మ జాతర ఏర్పాట్లు

## పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:సంగారెడ్డి పట్టణంలో అతి పురాతనమైన మహా శక్తివంతమైన దుర్గమ్మ జాతర ఏర్పాట్లకై పిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్రెడ్డి ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లకు ప్రారంభమయనాయి. అందులోని భాగంగా బుధవారం నాడు జాతర ఏర్పట్లు పరిశీలనకై నిర్మల జగ్గారెడ్డి గుడి యొక్క ఆయల కమిటీతో మాట్లాడడం జరిగింది. ఈ నెల 16 వ తారీఖు నుంచి 21 వ తారీఖు వరకు దుర్గమ్మ తల్లి జాతర ,బోనాలు, కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి ఆలయ పూజారి నాగరాజు ,తోపాజీ అనంతకృష్ణ ( టీసీసీసీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి) కిరణ్ గౌడ్, కూన సంతోష్, శ్రీకాంత్గౌడ్, మహేశ్, గంగెడి శ్రీహరి పవన్ సందీప్ యాదగిరి తో పాటు గుడి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేత



ప్రజాపక్షం/గజ్వేల్:గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో నేతలు కమిషనర్ బాలకృష్ణను శాలువాతో సత్కరించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గతంలో రెండు మూడు గంటలు త్రాగునీటి సరఫరా జరగగా, ప్రస్తుతం అరగంట కూడా రావడం లేదని తెలిపారు. సమస్యను పరిష్కరించిన పక్షంలో త్వరలోనే ఆందోళన చేపడతామని వివరించారు.కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకటరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి రఘునందన్రావుకు బిజెపి నాయకుల పరామర్శ



ప్రజాపక్షం/శివ్వంపేట : సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ మాదవనేని రఘునందన్రావును మండల బిజెపి యువ నాయకులు అశోక్ సాదుల, వెల్మకన్నె మాజీ సర్పంచ్ కాజిపేట రాజేందర్, హవేలిఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్రెడ్డి తదితరులు పరామర్శించారు. రఘునందన్రావు అశోక్సాదులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నిల్లో శివ్వంపేట మండలంలోని ప్రతీ గ్రామంలో గెలిచి బిజెపిజెండాలు ఎగురవేయాలని తెలిపినట్లు అన్నారు. కార్యక్రమంలో నిలి నగేశ్, చంద్రంగౌడ్, విశ్వ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్ కిట్టు పంపిణీ

ప్రజాపక్షం /హత్నూర: హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ మజ్హర్ అలీ బుదవారం పారిశుద్ధ్య కార్మికుల శానిటైజర్ కిట్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల నిరంతరం డంపింగ్ యార్డ్ చెత్తాచెదారంలో పనులు చేస్తారు. ప్రభుత్వం శానిటైజర్ వస్తువలు ,సబ్బులు, షాంపులు, బెల్లం, తదితర మెటిరియల్స్ పారిశుద్ధ కార్మికులకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందజేశామన్నారు. గ్రామంలో ఎక్కడైనా మురికి కాలువలు శుభ్రంగా లేకపోయినా చెత్త చెదారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అలాంటి పనులు చెపడతామని ఆయన అన్నారు. గ్రామంలో ప్రజలు తమ ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి దోమలు అంటు వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని ఆయన కోరారు.

# మహా న్యూస్ ఆఫీస్పై దాడిని ఖండిస్తూ తహసీల్దారుకు వినతి

ప్రజాపక్షం/హత్నూర: మహాన్యూస్ కార్యాలయంపైదాడిని ఖండిస్తూ హత్నూరా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హత్నూరా తహసీల్దార్ పర్వీన్ షేక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మీడియా స్వేచ్ఛను హరిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియా పై జరుగుతున్న ఈ తరహా దాడులు పునరావృతం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై మీడియా ప్రతినిదులపై ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇకనైన పార్టీల నేతలు తమ పద్దతి మార్చుకోకుండా మీడియా స్వేచ్ఛను హరించడానికి ప్రయత్నిస్తే జర్నలిస్ట్ సమాజమంతా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో హత్నూర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కంట్రోల్రూమ్ ఏర్పాటుతో బాధిత కుటుంబీకులకు సమాచారం

## డిఆర్ఒ పద్మజ రాణి

ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: ఇస్నాపూర్ మండలం పాశ మై లారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అ గ్ని ప్రమాదం బాధితులకు రక్షణ సహాయ చర్యలు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ సంగారెడ్డి కలెక్టరేట్ లో ఏర్పాటు చేయగా క్ష తగాత్రుల వివరాలు కుటుంబీకులకు తెలిపినట్లు జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి తెలిపారు. ప్రమాద బాధితులు వివరాలు తెలుసుకునేందుకు ఈ నెల 1వ తేది మంగళవారం 26 ఫోన్ కాల్స్ వచ్చాయని వాటికి స్పందించి క్షతగాత్రుల వివరాలను సంబందితులకు అందించామని తెలిపారు. బాధితుల కుటుంబ సభ్యులు ,ఇతరులు తక్షణ సమాచారం కోసం 08455276155 పెంబర్ ను సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



# 2938 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు

ప్రజాపక్షం/గజ్వేల్:పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు సిద్ది పేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధ వారం వర్గల్, తునికి ఖల్సా, మినాజి పేట, జబ్బా పూర్, శేరిపల్లి గ్రామాలలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలి పారు. మరిన్ని ఇండ్లు మంజూరికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉండగా, ప్రజా పాలనలో పేదలు సంతోషంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య మని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను రైతులు, మహిళలు, యువత, పేదల చెంతకు చేర్చుతూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు



ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలి చిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధు లను రైతుల ఖాతాలలో జమ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేదల ఆరోగ్యాన్ని పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలి పారు. గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటికే రూ 900 కోట్లను మంజూరి చేయగా, ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ జమ చేస్తున్నట్లు చెప్పారు. సొంత ఇంటి కల నెరవేరు స్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలంది స్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు విజయ మోహన్, ప్రభా కర్ గుప్త, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ విద్యా కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సాయి గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని అరికట్టాలి




ప్రజాపక్షం/నిజాంపేట:డ్రగ్స్ మహమ్మరిని పార్రదోలాలని నిజాం పేట స్థానిక ఎస్సై బి.రాజేష్ పేర్కొన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో డ్రగ్స్ మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువత మత్తుకు బానిసై నిండు జీవి తాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరు నడుము కట్టాలని అన్నారు. అపరిచిత నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పవద్దని లోని ఆకులను ఇన్స్టాల్ చేయవద్దని పోలీసు అధికారులను వాట్సప్ కాల్ చేస్తే రె స్పాండ్ కావద్దని ఎవరైనా సైబర్ క్రైమ్ గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సంగని యాదగిరి ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి, సాగ రిక, దుబాసి సంజీవ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌతోజిగూడ పంచాయతీ కార్యదర్శిగా చల్మెడ నవీన్ కుమార్

ప్రజాపక్షం/మనోహరాబాద్:మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని గౌతోజి గూడ గ్రామపంచాయతీ కార్యదర్శిగా చల్మెడ నవీన్ కుమార్ బుధవారం నూతన పదవి బాధ్యతలు స్వీకరించారు. తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న నవీన్ కుమార్ బది లీపైగౌతోజిగూడగ్రామానికి వచ్చినట్లు వారు తెలిపారు.ఆయననుగౌతోజిగూడ మాజీ ఉప సర్పంచ్, మెదక్ జిల్లా ఉప స ర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రే ణు కుమార్ స్థానిక నాయకులతో కలిసి శా లువాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానించా రు.కార్య క్రమంలో పరికిబండ సెక్రటరీ నాగరా జు,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు

ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: గజ్వేల్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్ పూర్ మండలంలోని వట్టిపల్లిలో ఇందిర్మ ఇండ్లు మంజూ రైన లబ్ధిదారులతో కలిసి గృహనిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక నీరు పేదకు ఇళ్లు ఇవ్వలేని వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారం చేపట్టి 16 నెలల కాలంలోనే ఒక నియోజక వర్గంలోనే 3 వేల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మంజూరి చేసినట్లు వివరిం చారు. రానున్న కాలంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదన్న ఆలోచనతో అర్హులైన వారందరికి



ఇళ్లు నిర్మించిస్తామని అన్నారు. సంక్షేమ పథకాల అమ లులో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్దితో కృషి చేస్తుంద న్నారు. అంతే గాకుండా ఇప్పటికే మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు గృహ ఉపయోగానికి ఉచిత కరెంటు, పేదలకు సన్న బియ్యం ప ంపిణీ,వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత వి ద్యుత్ సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు జేశారు. గత ఎ న్నికల్లో ఇచ్చిన హామీలన్ని దశల వారీగా అమలు చేసేందు కు సిఎం రేవంత్‌రెడ్డి దృఢసంకల్పంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, విద్యాధర్, అమరేంద ర్‌రెడ్డి, తదిరులు పాల్గొన్నారు.

# వర్షాలకు కూలిన ఇల్లు



ప్రజాపక్షం/నిజాంపే-ట్:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గత రెండు రోజులు వర్షానికి కూలిన ఇల్లు, ఈ మేరకు మస్కల్ గ్రామంలో మన్నె ప్రమీల జలంధర్ పెంకుటిల్లు రెండు రోజులుగా కురు స్తున్న వర్షాలకు వెనుక భాగంలో కూలిపోయింది. ఉన్న ఇల్లు కూలిపోవడంతో ఎక్కడ ఉండేది అని కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రభుత్వ అధికారులు పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ శంకర్



ప్రజాపక్షం/అల్లాదుర్గం:సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శంకర్ అన్నారు.. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠ శాల లో విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధ వారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మితి మీరిన స్మార్ట్ ఫోన్ల వినియోగం వల్ల, ఇది వ్యసనమై ఆరోగ్యంతో పాటు అనేక అన ర్థాలు జరుగుతున్నాయని, స్మార్ట్ ఫోన్లు మంచి కోసమే వాడాలని సూచించారు. తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ , ఓటిపిల పట్ల అప్రమత్తంగా మెలగాలని, కొరియర్ పేరుతో మోసాలు, ఓటిపి , లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ అంటూ నేరగాళ్లు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఉద్యోగాలు ఇప్పి స్తామని, చెబితే నమ్మరాదని ఏదైనా అను మానం కలిగితే పోలీసులకు సంప్రదించా లని కోరారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ గా లయ్య, ప్రధానోపాధ్యాయులు, నర్సిం లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నా రు.

# హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్ జిల్లాలో కలపాలి

ప్రజాపక్షం/కొహెడ: కేంద్ర ప్రభుత్వం జనగణన కులగ ణనతో పాటుగా అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఆయా జిల్లాలోని మండలాల గ్రామాల భౌగోళిక సరిహద్దు లను పంపించాలని కోరిన నేపథ్యంలో కేంద్రానికి భౌగో ళిక సరిహద్దులు పంపకముందే హుస్నాబాద్, కొహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాల్లో కలపాలని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం అన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తలచుకుంటే రాత్రికి రాత్రే హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలిపేందుకు జిఓ తీసుకరావడం పెద్ద కష్టమైన పని కాదని జిల్లాల పునర్విభ జన సమయంలో అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నెలల పాటు సాగిన ఉద్యమంలో భాగస్వామ్యం అయిన పొన్నం ప్రభాకర్ తాను అధికారంలోకి వచ్చాక



ఎందుకు మర్చిపోతున్నారో అర్థం కావడం లేద న్నారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్ణయం తీసుకోక పోతే వారం రోజుల్లో బిజెపి మండలశాఖ నేతృత్వంలో మరోసారి ఉద్యమానికి కార్యాచరణ తీసుకొని స్వీకారం చుట్టుతామని కరీంనగర్ జిల్లా కోరుకునే అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల మద్దతు కూడగట్టుకొని ముందుకు సాగి ఈ ప్రభుత్వం నిర్ణయం బహిర్గతం చేసేంతవరకు ఒత్తిడి పెంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం వెంకటేశం, జాలిగం రమేష్, పిల్లి నర్సయ్య, మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, బొమ్మగాని శివకుమార్, సాయి కిశోర్, ఎల్ల వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/నిజాంపేట్ :నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొండేరి బాల్ చంద్రం(45) అనారోగ్యంతో బుధవారం మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మృతిని దహన సంస్కారాలకై గ్రామ బిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్మెటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురంరాజు, రాములు గౌడ్, చిట్టి సదాశివలింగం, మావురం వినయ్, వీరమల్లు బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ డిమాండ్‌చేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నర్సంపేటలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 21 రోజులు అయిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు విద్యార్థు లకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకర మని అన్నారు. అదేవిధంగా బెస్ట్ డెవలప్మెంట్ స్కూల్ స్కీము సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటికీ విడుదల చేయకపోవటం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం భాధ్యరాహిత్యం కనపడుతుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపా యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న, మండలాల వారిగా ఇంచార్జ్, మండల విద్యాశాఖ అధికా రులను నియమించిన ఫలితం మాత్రం శూన్యం అన్నారు. కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రాకేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం ఏఎన్ఎం రేణుక ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యగా గ్రామ ప్రజలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ, ఆశ వర్కర్లు సంతోష, పుష్పలత, మమత, రేఖ, బాలయ్య, మహేష్, జలంధర్,తదితరులు పాల్గొన్నారు.

# మొక్క నాటిన దొంతి మాధవరెడ్డి



ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చందనకొండ క్రాస్ రోడ్డు నుండి చంద్రుగొండ గొల్లపల్లి బంజరపల్లి గేటుపల్లి వాగ్యా నాయక్ తండా లతో పాటు పాలు గిరిజన గ్రామాలను కలుపుకొని వెల్లు బీటీ రోడ్డు,ఇటీవల నిర్మించిన బీటీ రోడ్డును బుధవారం నర్సంపేట శాసనసభ్యులు రెడ్డి ప్రారంభించిన సందర్భంగా వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య గద్ద కొన్ని సంవత్సరాలు నుండి మండలంలో అధికార అనధికార కార్యక్రమంలో జరుగుతున్న సందర్భంగా చెట్లు నాటించడం అలవాయితీ అందులో భాగంగా స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చే 56,వేల1వ మొక్కను నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మ య్య , సమ్మయ్య పట్టుదల చెట్లు నాటే బృహత్తర కార్యక్రమాన్ని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అభినందించారు.

# ముసురుతో కూలిన ఇంటి గోడ



ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర లో గత రెండు రోజులుగా కురుస్తున్న (ముసురు) వర్షంతో ఒగ్గల లక్ష్మీనారాయణ, స్వర్ణలత దంపతులు ఇరువురు కూలి పని లేక ఈరోజు ఇంటి దగ్గరే పనిచేస్తున్న సందర్భంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా ఇంటి గోడా కూలింది త్రుటిలో ప్రాణాపాయం తప్పిపోయింది. దీంతో ఆ ఇద్దరు దంపతులకు బొరున విలపించారు. ఇంటి ఇంకోపక్క గోడ కూడా కొనడానికి సిద్ధంగా ఉంది దీంతో భయం భయంగా ఆ దంపతులు విలపించారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు



ప్రజాపక్షం/నల్లబెల్లి:ముదిరాజ్ కులస్థుల కుల దైవమైన పెద్దమ్మతల్లికి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు . బుధవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కుల పెద్ద పొండవుల రాంబాబు నేతృత్వంలో పెద్దమ్మతల్లి బోనాలను మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి డప్పు చప్పుళ్లతో అమ్మవారికి మొక్కులు సమర్పించారు . ఈ కార్యక్రమంలో గోనేల నరహరి ,దామ సాంబయ్య ,జక్కుల రవి ,కుమార్ ,రా య నర్సు ,సుభాష్ ,పిట్టల రామస్వామి తదితరులు పాల్గొన్నారు .

# భద్రకాళి ఆలయంలో భక్తులు ఖుషి శాకంబరి ఉత్సవాలు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్ ;కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాచంని వరంగల్ మహనగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 0400లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్చాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి ఉగ్రా మాత నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని శివదూతీమాత గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రామాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతీమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రలు కీర్తించాయి దేవాలయమును సందర్శించిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాండ్ల స్రవంతి, అనంతుల శ్రీనివాస్, ఆలయ ఈఓ శేషుభారతి తదితరులు పర్యవేక్షించారు.

# పలు గ్రామాల్లో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన దొంతి



ప్రజాపక్షం/నెక్కొండ:నేను రైతు బిడ్డని నాకు రైతులు గ్రామీణ స్థాయిలో ఉన్న అందరి కష్టసుఖాలు తెలుసు నేను గ్రామీణ స్థాయినించే ఈ స్థాయికి వచ్చానని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని నెక్కొండ నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి క్రాస్ రోడ్డు నుండి చంద్రుగొండ, గొల్లపల్లి బంజరపల్లి గ్రామాల మీదుగా సంఘం మండలం క్రాస్ రోడ్డు వరకు పంచాయతీరాజ్ శాఖ నుండి 1100.00 నిధులు మంజూరైన నిధులతో నిర్మించిన రోడ్డును శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేను గ్రామీణ స్థాయి నుండే ఈ స్థాయికి ఎదిగానని నాకు అన్నీ మీరే అని కార్యకర్తలు ప్రజలే అన్ని నాకు, నాకు సుప్రీమ్ అంటూ ఎవరు ఉండరని నాకు సుప్రీం మీరే అని ఆయన కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి అన్నారు. మండలంలోని సూరిపల్లి నుండి చిన్న కోరుపోలు వరకు పలు గిరిజన గ్రామాలను కలుపుచూ వెళ్లే రహదారికి ప్రభుత్వం నుండి రెండు కోట్ల రూపాయలు మంజూరు అయినాయని, ఇట్టి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే నెక్కొండ నుండి,పత్తిపాక మీదుగా రహదారికి 4.30 నిధులు మంజీర అయినాయని ఈ పనులకు కూడా శాసనసభ్యులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు సంతిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నర్సంపేట న్యాయస్థానం ఏజీపీ బండి శివకుమార్,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పార్వతమ్మ, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు మామిళ్ళ మల్లారెడ్డి, రావుల మహిపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈదునూరి ప్రభాకర్ ఈదునూరి సాయికృష్ణ , నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు బక్కి నరేష్, టెలికం మాజీ డైరెక్టర్ కొల్లి వెంకటసుబ్బారెడ్డి, చిన్న కోర్పుల్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరచాలి



ప్రజాపక్షం/నర్సంపేట : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి అన్నారు. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నర్సంపేట కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్‌డివో కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అశ్రద్ధ వహించిందని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలో తాగునీటి సమస్య మరియు మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందని మరుగుదొడ్లు శుభ్రపరచడానికి కార్మికులు లేక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారుతున్నాయన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. శాశ్వత త్రాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, పాఠశాలల్లో విద్యార్థు లు ఆడుకోవడానికి ఆట వస్తువులు లేక విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగలేక పోతున్నారన్నారు. తక్షణం జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు చేపట్టాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

# ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

ప్రజాపక్షం / నర్సంపేట : జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు నర్సంపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు బోళ్ల కొమరయ్య అధ్యక్షతన సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలు చేసి కార్మిక హక్కులను సాధించుకుంటే ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక హక్కులను చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా కొత్త చట్టాలను తీసుకొచ్చి యాజమాన్యాలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేస్తూ ఈరోజు కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం కొనసాగిస్తుందని, పని గంటలు ఈఎస్ఐపిఎఫ్ పెన్షన్ సౌకర్యాలు పని భద్రత రకరకాల చట్టాలను తొలగిస్తూ కార్మిక వర్గాన్ని సంఘాలు పెట్టుకోకుండా అక్కులను అడగకుండా పోరాటాలను చేయకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2025 జులై 9న న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు, అసోసియేషన్, ఫెడరేషన్లు పిలుపునిచ్చాయన్నారు.సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు , నల్లబెల్లి మండల కార్యదర్శి , చెన్నారావుపేట మండల బాధ్యులు ,పట్టణ బాధ్యులు,మున్సిపాలిటీ ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మిక వివిధ రంగాల బాధ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

ఎఎస్ఐ శంకర్ రావు



ప్రజాపక్షం/బెజ్జంకి:విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండదాలని ఏఎస్ఐ శంకర్ రావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ (బాలుర) పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి,మత్తు పదార్థాలు వాటి వలన కలిగే అనర్థాలు,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు .మొబైల్‌కు మోసపూరిత మెసేజ్‌లు,ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు,విద్యాబోధనలో ప్రావిణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జూన్ 25,29న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో జగదేవ్‌పూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలిచారు. 46 కేజీల పాయింట్ ఫైటింగ్ విభాగంలో ఆర్. చందన(8వ తరగతి) సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే 50కేజీల మ్యూజికల్ విభాగంలో మధులత(ఇంటర్ రెండవ సంవత్సరం)గోల్డ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ కాట స్లీవరాజు సన్మానించి అభినందించారు. మరిన్ని పథకాలను సాధించి ఆదర్శపాఠశాలకు మరింత గుర్తింపు తేవాలని కోరారు. విద్యార్థులను క్రీడల పట్ల ప్రోత్సహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ అనంతరాములు చారిని ఆధ్యాపక బృం అభినందిచారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాపక్షం/బెజ్జంకి;మండల పరిధిలోని పోతారం గ్రామానికి చెందిన మానాల మల్లవ్వ,తోళ్ళ మల్లయ్య ఇటీవల మరణించగా బుధవారం మానకొండూర్ ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట ఏఎంసీ చైర్మెన్ పులి కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,స్థానిక నాయకలు తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ ముందుంటుంది

ప్రజాపక్షం/నిజాంపేట:ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తపస్ ఎల్లప్పుడు ముందు ఉంటుంది అని నిజాంపేట మండల శాఖ తపస్ అధ్యక్షులు ఉమ్లా నాయక్ తెలిపారు.317 బాధితులకు న్యాయం చేయాలని ఆర్థిక భారం లేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్థిక భారం ఉన్నటువంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండలంలోని వివిధ పాఠశాలల్లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించి ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ జిల్లా బాధ్యులు రవీందర్ రెడ్డి, అర్జున్, ఉమామహేశ్వర్, కృష్ణ గౌడ్, యాదగిరి రెడ్డి, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై వేగంగా వెళ్లే వాహనాలకు స్పీడ్‌గన్‌తో కళ్లెం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇకపై రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో హన్మకొండ– హైదరాబాద్ జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణించే వాహనాలకు ఇకపై పోలీసులు స్పీడ్ గన్‌తో చలానా విధిస్తూ కళ్లెం వేయనున్నట్లు జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జనగామ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై ఈ మధ్య కాలంలో ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా వేగంగా వెళ్లే వాహనాలకు స్పీడ్ బ్రేక్ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు ఇకపై మీటర్‌పై 100కు మించి వేగంగా వాహనాలను నడిపినట్లయితే పోలీసులు జాతీయ రహారిపై ఏర్పాటు చేసిన స్పీడ్‌గన్‌తో రూ.1వేయికిపైన చాలానా భరించక తప్పదంటూ ఆయన హెచ్చరించారు. కావున వాహన దారులు జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గోరంటాకు పండగ



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ పట్టణంలోని దుర్గానగర్ కాలనీలో ఆషాడమాసం సందర్భంగా గోరంటాకు పండగ వైభవంగా నిర్వయించారు. బుధవారం పట్టణంలోని దుర్గానగర్ కాలనీలో కౌండిన్య క్వీన్స్ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు నిర్దేశించిన సమానికి చేరుకొని దుర్గామాత విగ్రహాన్ని అలంకరించడంతో పాటు అందరు గోరంటాకు పెట్టుకొని భక్తి పాటలు పాడారు. ఒకే రకమైన వస్త్రాలు దరించి ఈ పండగను జరుపుకుంటూ ఆనందాన్ని ఆశ్వాదించారు. ఈ వేడుకలో దూడల శోభారాణి, కన్నా స్రవంతి, కుర్రముల మాధవి, గోపగోని జ్యోతి, బిక్కి మంగా, వి విజయ, దూసరి కవిత, బైరగోని సుజాత, మేకపోతుల హేమలత, బైరగోని నిర్మల, గునిగంటి వెన్నెల, శ్రీరాం సంధ్య, దూరుక లహరి, దూడల సవిత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌ను కలిసిన ఝాన్సిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, రాజకీయ, సాంఘిక సేవలలో వివేక్ వెంకటస్వామి కలిగిన అనుభవం రాష్ట్రానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆమె అభిప్రాయ పడ్డారు.

## ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశం జిల్లా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక, వ్యతిరేక విధానాలు ఎక్కువయ్యాయన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చారని మండిపడ్డారు. 8 గంటల పనిని 12 గంటలకు పొడగించి కార్మికులపై పనిభారం వేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసగా ఈ నెల 9న జరిగే సమ్మెలో కార్మిక, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పారపు ప్రసాద్, బూడిద ప్రశాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్, తాండ్ర ఆనందం, గంగరబోయిన మల్లేష్ పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కంచనపల్లి గ్రామంలో గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మౌళిక సదుపాయాలు లేక అందులో ఉంటున్న పేదలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే కనీస సౌకర్యాలైన మంచినీటి సదుపాయంతో పాటు విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరుతూ బుధవారం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, మండల సహాయ కార్యదర్శి మల్లేష్, కంచనపల్లి గ్రామ కార్యదర్శి దానియేలు, వెంకటయ్య, సుధాకర్, యేసేబు, దయాకర్, తదితరులున్నారు.

## మొహర్రం వేడుకలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలో మొహర్రం వేడుకలకు బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలను కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులు ప్రశాంత వాతావరణంలో మొహరం వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, బాలరాజు, గ్రామపార్టీ ఇంచార్జి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సయ్య, మాజీ ఎంపీటీసీ రాంచందర్, గ్రామపార్టీ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాము, ప్రతినిధులు ప్రసాద్, యాసఫ్, దేవస్థానం మాజీ డైరెక్టర్ ఉప్పలయ్య, రాజు, లింగయ్య, ఎల్లస్వామి, సతీష్, సింహాద్రి, కుమార్, యాదగిరి, రాంబాబు, ప్రసాద్, అశోక్, గురునాథం, మధు, వెంకటేశం, లక్ష్మణ్, యూసఫ్, అన్వర్, ఖాజా, అశోక్, వాజీద్, జంపి, రాజు, నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

## జనగామలో నలుగురు తహసీల్దార్లు బదిలీ

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ జిల్లాలో నలుగురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రఘునాథపల్లి తహశీల్దార్‌గా ఉన్న ఎండి మోసిన్ ముజతాబను నర్మెట తహశీల్దార్‌గా బదిలీ చేశారు. నర్మెట తహశీల్దార్‌గా ఉన్న కెవి రామానుజ చారీని బచ్చన్నపేటకు బదిలీ చేయగా బచ్చన్నపేట ఉప తహశీల్దార్‌గా ఉన్న ఎల్ ఫణి కిషోర్‌ను రఘునాథపల్లి తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ ఫుల్ అడిషన్ చార్జీ ఇచ్చారు. రఘునాథపల్లి ఉప తహశీల్దార్‌గా ఉన్న సిహెచ్ శంకర్‌ను జనగామ కలెక్టరేట్‌కు అటాచ్ చేశారు. జిల్లాలో ఒకసారి నలుగురు తహసీల్దార్లు బదిలీ కావడం చర్చనీయాశంగా మారింది. జిల్లాలోనే 35 గ్రామ పంచాయితీలో పెద్ద మండలంగా ఉన్న రఘునాథపల్లికి బచ్చన్నపేట ఉప తహశీల్దార్ ఫణికుమార్‌ను బదిలీ చేయడంతో అక్కడ జరిగే పనులపై కలెక్టర్ నమ్మకంతో ఉన్నారని తెలుస్తుంది.

## మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్‌కు చిటకోడూరు ఐకెపి నిర్వాహకులు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. గత సీజన్‌లో జనగామ పత్తి యార్డులో ఐకెపి కొనుగోల కేంద్రం ఏర్పాటు చేయగా ఎక్కువ ధాన్యం విక్రమించడంతో పాటు జిల్లాలోనే ఎలాంటి సమస్యల లేకుండా ధాన్యం కొనుగోలు జరిపించినందుకు గా డిఆర్‌డిఓ వసంతం, డిటి శ్రీనివాస్, ఎపిఎం కవిత, సిసి శ్రీనివాస్‌తో కలిసి ఐకెపి నిర్వాహకులు అభినందనలు తెలుపుతూ బుధవారం మార్కెట్ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు.

## పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలోని హాస్పిటల్‌లో పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా అన్నారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హాస్పిటల్‌లో షబానా సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాస్పిటల్‌లో డాక్టర్ లేనందున డిప్టేషన్ మీద మాత్రమే డాక్టర్లు, నర్సులు డ్యూటీ చేస్తున్నారన్నారు. పర్మినెంట్ డాక్టర్లను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు సౌకర్యం లేక గర్భిణీ స్త్రీలు వర్ధన్నపేట, స్టేషన్‌ఘనపూర్ హాస్పిటల్స్‌కు వెళ్తున్నారని కావున వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మి, భారత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అవగాహన

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గ్రామాలలో బూత్ లెవల్ అధికారులు ఓటరు నమోదు పట్ల ఓటర్లకు అవగాహన కల్పించడంలో తమ విధిని సక్రమంగా నిర్వహించాలని తహశీల్దార్ నాగేశ్వర చారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని సహాయ ఓటరు నమోదు అధికారులకు మాస్టర్ ట్రైనర్లు బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్లకు, బూత్ లెవల్ అధికారులకు తెలంగాణ ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కాలరాస్తున్న కేంద్రం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని హమాలీ వర్కర్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు వ్యాపార వర్గాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ల ప్రయోజనం కోసం 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొస్తూ, కార్మికుల హక్కుళ/ కాలరాయపద్దాయన్నారు. కార్యక్రమంలో సమ్మయ్య, రాజు, కుమార్, అశోక్, మైబు, పెద్దపురం, రాజు, పరుశరాముదు పాల్గొన్నారు.

## లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లాలోని మైనార్టీ రెసిడెన్సియల్ జూనియర్ బాలుర కళాశాలలో పనిచేసేందుకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న జూనియర్ కెమిస్ట్రీ, గణితం లెక్చరర్ నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి విక్రం కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగొద్దు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంట వెంటనే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటికి తిరిగి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్లి సమయానికి బిల్లులు అందుతున్నాయా, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాలను లబ్ధిదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని మీకు బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడివో, గృహ నిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్‌ను అభినందించిన ఎంపి కావ్య




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** చిన్న వయసులోనే రచయితగా వరల్డ్ బుక్ రికార్డు సాధించిన వేదార్థ్ వడ్లూరిని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అభినందించారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన వేదార్థ్ వడ్లూరి 143 పేజీల స్కోరాబ్ లస్ట్రస్ లవ్ పుస్తకాన్ని రచించి వరల్డ్ బుక్ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే, వేదార్థ్ అసాధారణమైన కవితా ప్రతిభను ప్రదర్శించి, ప్రేమ యొక్క సారాన్ని సంగ్రహించి రాయడం గొప్ప విషయం అన్నారు. అతని రచన భావోద్వేగాలు, మానవ సంబంధాల అందాన్ని అన్వేషిస్తుందన్నారు. భవిష్యత్తులో గొప్ప రచయితగా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని వేదార్థ్‌ను ఎంపి ఆకాక్షించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రవికుమార్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావును బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.

# కళాశాలల బంద్ విజయవంతం



**ప్రజాపక్షం/కేయూక్యాంపస్ :** పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కాలేజీల 72 గంటల బంద్ పిలుపులో భాగంగా బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ నుండి బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం అశోక జంక్షన్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీలలో డొనేషన్ పేరిట ప్రైవేట్ కళాశాలలు పేద విద్యార్థుల నుండి ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం తాగుతున్నారని, తక్షణమే డొనేషన్ పేరు మీద జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తున్నాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో స్కాలర్‌షిప్ ఫీజు రియింబర్స్మెంట్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా వర్గ సభ్యులు ప్రకాష్, రాజేష్, అనిల్, వివిధ కాలేజీల పిడి ఎస్ యూ నాయకులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఇన్‌చార్జ్ అధికారిగా శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** జిల్లా విద్యాశాఖ ఆఫీసులో ఆకాడమిక్ మానిటరింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస రెడ్డి హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం బీమారం గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యులుగా నియమితులై హసన్ పర్తి మండల విద్యాశాఖ ఇన్ ఛార్జీగా అధికారిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.

## పోగొట్టుకున్న లాప్‌టాప్ అప్పగించిన పోలీసులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాచర్ల శ్రీనివాస్ అనే బ్యాంకు ఉద్యోగి హంటర్ రోడ్ లోని ఒక సెలూన్ షాప్ లో తన లాప్టాప్ బ్యాగు పెట్టి కటింగ్ చేయించుకుంటూండగా, అట్టి బ్యాగు మిస్ అయిందని సుబేదారి సిఐ రంజిత్ కుమార్ కు సమాచారం అందించాడు. దీంతో సిఐ సూచన మేరకు హెడ్ కానిస్టేబుల్ ఎస్.రావు, కానిస్టేబుల్ ప్రమోద్ లు విచారణ చేయగా, వేరే వ్యక్తి తన బ్యాగ్ అనుకొని అట్టి బ్యాగును తీసుకెళ్లాడని గుర్తించి, అట్టి వ్యక్తి సహకారంతో మిస్సయిన ల్యాప్టాప్ బ్యాగుని బ్యాంకు ఉద్యోగికి అప్పగించారు.

# మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

### హసన్ పర్తి సిఐ చేరాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ గేమ్‌లకు దూరంగా ఉండాలని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి చేరాలు కోరారు. బుధవారం జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంజెపి బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్లైన్ బెట్టింగ్ గేమ్‌లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువులపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు డయల్ 100, షీ టీమ్స్ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరిస్తూ తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఫోన్ చేయాలన్నారు. విద్యార్థులతో గంజాయి మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చే యించారు. కార్యక్రమానికి ఏఎస్ఐ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రపుల్లాదేవి, ఇంచార్జ్ ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెచ్ సి స విలియం,వెంకటేశ్వర్లు, రత్తయ్య పిసి పూల్ సింగ్,హెచ్ జి స శ్రీనివాస్ ,నారాయణ, విక్రమ్ రాజ్, చిరంజీవి, కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఆదర్శం దొంతుల మోహన్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తాను లోకాన్ని వీడినా... మరొకరికి దృష్టిని ప్రసరింపచేసిన వరంగల్ ఓ సిటీ వాస్తవ్యులైన దొంతుల మోహన్ (55) ఆదర్శంగా నిలిచారు. మంగళవారం రాత్రి దొంతుల మోహన్ మరణించగా ఆయన భార్య పద్మప్రియ, కుమార్తెలు మౌనిక, లిఖిత, అల్లుళ్లు అయిత వంశీ కృష్ణ, బచ్చు వంశీకృష్ణ తదితరులు దొంతుల మోహన్ నేత్రదానానికి సమ్మతించారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్ హైదరాబాద్ టెక్నీషియన్ రాజు నేత్రాలను సేకరించారు.

# సైబర్ క్రైమ్‌పై కళాశాల విద్యార్థుల అవగాహన

### హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైం :** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా ఎస్ఆర్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ లో బుధవారం సైబర్ క్రైమ్స్, షీ టీమ్స్ మీద సిఐ శివకుమార్ అవగాహన కల్పించడం జరిగింది. కళాశాల వద్ద గాని బస్టాప్ లో గాని హాస్టల్ వద్ద కానీ ఎవరైనా పోకిరీలు ఆకతాయిలు ఈవిటీజింగ్ చేస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని హనుమకొండ బ్లూ కోర్ట్ పోలీసులు, షీ టీమ్స్ పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.అదేవిదంగా ఫ్రాడ్ జాబ్ కాల్స్ వాట్సాప్ లింక్స్ బ్యాంకు ఓటిపిలు సైబర్ క్రైమ్ మీద అవగాహనా కల్గి ఉండాలని విద్యార్థుల ను కోరారు విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టి భవిష్యత్తులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులతో గంజాయి మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## స్రవంతి మరణం బాధాకరం

**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం పెద్దపెండ్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక



కాయనికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

# రాష్ట్రంలో అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు

### ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు సోమ



**ప్రజాపక్షం/మంగపేట :** మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. రెండు మూడు రోజులుగా బిఆర్ఎస్ సొంత పత్రిక నమస్తే తెలంగాణ లో ప్రచురిస్తున్నటువంటి తప్పుడు వార్తలను మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనుక్షణం ప్రజాహితమై ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రతిక్షణం రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తనదైన శైలిలో ప్రతి గడపగడపకు వాడవాడనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో నిత్యం చర్చించి ప్రజలందరికీ అందే విధంగా ప్రణాళికలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయానికి కృషిచేస్తున్నామన్నారు. ప్రజా నాయకుల పైన బురద జల్లలి అనే చిల్లరా రాజకీయాలు మానుకొని ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నరసింహరావ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయ తుల్లా,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, కాకర్ల శ్రీనివాస్, ఎర్రంగారి సురేష్, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్,బోడ రామచంద్ర, ఏంపెల్లి విరస్వామి, మూగల చంటి పాల్గొన్నారు.

## కుట్రపూరితంగా తప్పుడు ప్రచారం



**ప్రజాపక్షం/ములుగుప్రతినిధి :** మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జరుగుతున్న ములుగు జిల్లా అభివృద్ధిని ఓర్చుకోలేకనే నమస్తే తెలంగాణ పత్రికలో తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారని ములుగు జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ అన్నారు. బుధవారం తమ నాయకులపైన తప్పుడు వార్తలు ప్రచురించిన నమస్తే తెలంగాణ ఎడిటర్‌పై ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 30వ తేదీ రోజున నమస్తే తెలంగాణ పేపర్‌లో మంత్రి సీతక్కపై, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌లపై కుట్రపూరిత రాజకీయం చేస్తూ అనుచిత వ్యాఖ్యలతో తప్పుడు ప్రచారాలు చేస్తూ నాగన్న అనే పేరుతో లేఖ రాసిన విషయం తెలిసిందే. ప్రజా నాయకురాలు సీతక్క, అశోకన్నలు ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ములుగు జిల్లా అభివృద్ధికి తోడ్పడుతుంటే , ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు కావాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. ఆయన వెంట మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**ప్రజాపక్షం/మంగపేట/ఏటూరునాగారం :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేస్తుండగా టమాట బాక్సులతో పశువులు కనపడకుండా చేసి అక్రమంగా తరలిస్తున్న పశువులను చాకచక్యంగా ఫారెస్ట్ సిబ్బంది అధికారులు గుర్తించారు తదుపరి మండల కేంద్రం లోని పోలీస్ అధికారులకు సమాచారం తెలిపారు వాహనంపై విచారణ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామంటూ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

### భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురిని పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు భూపాలపల్లి సిఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమ రవాణా, అమ్మకానికి పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై భూపాలపల్లి పోలీస్,టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా తనిఖీ లు నిర్వహించి, నలుగురు నిందితులను స్వర్ణ కౌంటీ వెంచర్, బాంబులగడ్డ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి పరారయ్యాడని నిందితులు దేవర కిషోర్, కీసర పవన్, తుటి విజయ్, సాయి ప్రకాష్, మోకిడి అజయ్ పరారీ లో ఉన్నాడని తెలిపారు.నిందితుల వద్ద 3 కిలోల 135 గ్రాముల గంజాయి, 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారి వద్ద గంజాయి విలువ సుమారు రూ. 1 లక్ష 56 వేల విలువ ఉంటుందని చెప్పారు.విచారణలో నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి భూపాలపల్లి పరిసరాల్లో అమ్మే యత్నం చేస్తున్నట్లు ఒప్పుకున్నారని,ఈ ఘటనపై ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరో నింధితుడి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామ సీఐ తెలిపారు. గంజాయి, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన, విక్రయించిన వారి మీద చర్యలు తీసుకుంటామని, ఎవరికైనా గంజాయి సంబంధిత సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని సిఐ సూచించారు.

## మేడారం మహాజాతర తేదీలు ఖరారు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** తెలంగాణ కుంభమేళా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తేదీలు ఖరారు అయ్యాయి. మహాజాతర తేదీలను పూజారుల సంఘం బుధవారం ప్రకటించింది. 2026 జనవరి 28వ తేదీన(బుధవారం) సారలమ్మ దేవత, 29న సమ్మక్క దేవతలు (గురువారం) వారి వారి గద్దెల మీదకు చేరుకుంటారు. 30వ తేదీన (శుక్రవారం) మొక్కులు చెల్లించుట, 31వ తేదీన (శనివారం) సమ్మక్క, సారలమ్మ వనదేవతలు, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవుళ్ల వన ప్రవేశం చేయడం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పూజారులు నిర్ణయించారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మేజర్ గ్రామపంచాయతీ కి చెందిన కోరబోయిన శ్రీధర్ ఇటివల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై కింద పడి తలకు బలమైన గాయం కాగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి నూనవత్ రమేష్ నాయక్ బుధవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామపంచాయతీ పరిధి లోని ఆయన స్వగృహాకి వెళ్లి పరామర్శించారు కార్యక్రమంలో నాయకలు కన్నబోయిన వెంకన్న కుమారస్వామి హెచ్ శివ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



### ఎస్ఐ సాంబమూర్తి

**ప్రజాపక్షం/జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి అన్నారు. సైబర్ జాగృతి దివస్ సందర్భంగా భూపాలపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై సాంబమూర్తి ఆధ్వర్యంలో ఎస్ ఎన్ పి ఎస్ సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాల్గొని మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో మోసాలు చేస్తున్నారని, సైబర్ నేరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పీఎం కిసాన్ యోజన, ఏపీకే ఫైల్ పంపడం ద్వారా డబ్బులు కొల్లగొడుతున్నారని వివరించారు. మీ షో, పార్ట్ టైం జాబ్ ల ద్వారా మోసగిస్తున్నారని తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్సై సాంబమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సమ్మె నోటీసును అందజేసిన కార్మికులు



**ప్రజాపక్షం/తొర్రూరు :** ఈ నెల 9న దేశవ్యాప్త జాతీయ కార్మిక సంఘాలు చేస్తున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా తొర్రూరు మున్సిపల్ కమిషనర్‌కు టీయూసీఐ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ దేశంలో సుమారు యాభై కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఉన్నారని అన్నారు. వారికి ఉపాధి పనిభద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని విస్మరించిన మోడీ ప్రభుత్వంపై కార్మిక వర్గం ఐక్యంగా సమర శంఖం పూరించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, కార్మిక వర్గం హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అర్జున్ సేన్ కమిటీ నివేదిక ప్రకారం ప్రతీ కార్మిక కుటుంబానికి నెల రోజులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కోట్లాదిమంది కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సకర్యం లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న హక్కులను కార్మిక వర్గానికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న, యూనియన్ తొర్రూరు అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, నర్సింహా, మురళి, యాకయ్య, చంద్రయ్య, శ్రీరాములు, నవీన్, వెంకన్న, లక్ష్మి , నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన హుస్సేన్

**ప్రజాపక్షం/గూడూరు;** నూతనంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్ రావును బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హేస్సేన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టిలో ఉన్న కార్యకర్తలును పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన కోరడం జరిగింది

# సాయిబాబా ఆలయంలో చోరి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా ఏటూరునాగారం కేంద్రంలో సాయిబాబా ఆలయంలో బుధవారం రాత్ర సమయంలో గ్రిల్స్ పగులగొట్టి హుండీ దొంగలించినట్లు ఆలయ ధర్మకర్త పెండ్యాల ప్రభాకర్ తెలిపారు. హుండీలో సుమారు రూ.20 నుండి రూ.25వేలలోపు ఉంటాయని, చోరీపై ఏటూరునాగారం ఎస్ఐకి ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రాజకుమార్ ఆలయాన్ని సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.







## బైంసాలో గ్రీవెన్స్ డే..

**ప్రజాపక్షం/బైంసా :** ర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా,బుధవారం బైంసాలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు.జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఈ కార్యక్రమానికి హాజరై,బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదులను స్వీకరించిన అనంబతరం,ఎస్పీ వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె సూచించారు. నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉన్న వారికి బైంసాలోనే కౌన్సిలింగ్ లభించడం తమకు ఎంతో ఊరటనిచ్చిందని బాధితులు పేర్కొన్నారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులలో ఇప్పటివరకు ఎన్ని పరిష్కారం అయ్యాయి.పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతి ఎలా ఉందనే విషయాలపై ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఫోటో 02 నిర్మల్ 07

## కరెంట్ షాక్ తో ఆవు-ఎద్దు మృతి..



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని ఝరి(బి) గ్రామ నివాసి గుర్ల శ్రీనివాస్ కు చెందిన ఒక ఆవు,ఒక ఎద్దు,తన సొంత చేసు కొట్టంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన బుధవారం ఝరి(బి) గ్రామంలో చోటు చేసుకుంది.మృతి చెందిన ఆవుఎద్దు విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.విద్యుత్ అధికారులు,ప్రభుత్వం స్పందించి,తనకు ఆర్థిక సహాయం చేయాలని ఆయన కోరారు.

## వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా సిఎలు, వైద్యులకు సత్కారం



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** జాతీయ వైద్యులు, చార్టర్డ్ ఎకౌంటెంట్‌ల దినోత్సవంను పురస్కరించుకుని మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో పలువులు సిఎలను, వైద్యులను ఘనంగా సన్మానించారు. మంచిర్యాల వాసవిక్లబ్, వనితాక్లబ్, కపుల్స్‌క్లబ్, టీచర్స్‌క్లబ్, బిజోన్ క్లబ్‌ల బాధ్యులు సంయుక్తంగా హైటెక్‌సిటిలోని కొంకుముట్టి వెంకటేశ్ నివాసంలో సిఎలను, వైద్యులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సత్కారం పొందిన సిఎలు గడ్డం సూర్యప్రకాష్, రాచర్ల సాయిచరణ్, కొంకుముట్టి సాయప్రణీత్‌లు మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థలో సిఎ పాత్ర కీలకమైందని సిఎలను సత్కరించడం అభినందనీయం అన్నారు. అలాగే సత్కారం పొందిన వైద్యులు డాక్టర్ నలుమాసు శ్రీదేవి, నలుమాసు శ్రీనివాస్, తాటిపెల్లి శ్రీధర్, జైన రామకృష్ణ, జైన సరిత, గోలి పూర్ణచందర్,. రావికంటి వంశీకృష్ణ, రావికంటి పవిత్ర, కండె కృష్ణ, చీకోటి శ్రీకాంత్, నిషాంత్‌లు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆహర అలవాట్లను మార్చుకుని ఎప్పటికప్పుడు కాలానుగుణంగా ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో వాసవిక్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరి సెవా కొంకుముట్టి వెంకటేశ్, వైవిస్ గవర్నర్ పుల్లూరి బాలమోహన్, అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజియన్ ఛైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, సెక్రటరి నలుమాసు ప్రవీణ్, జిల్లా క్యాబినెట్ అధికారులు వుత్తూరి రమేష్, ఇరుకుల్ల శ్రీనివాస్, జోన్ ఛైర్మన్‌లు రావుల సత్యనారాయణ, మేడి లావణ్య, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మల్యాల సంగీత, టీచర్స్ క్లబ్ అధ్యక్షుడు కాసం మల్లిఖార్జున్, బిజోన్ క్లబ్ అధ్యక్షురాలు నూక రమాదేవిలతో పాటు వాసవిక్లబ్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లకు ట్యాబ్‌లు,కెమెరాల పంపిణీ..



**ప్రజాపక్షం/బైంసా :** నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ డిజిటల్ యుగంలోకి అడుగులు వేస్తూ,పోలీస్‌లకు కొత్త దిశానిర్దేశం చేసింది.ప్రజల భద్రతకు సాంకేతికతను జోడించే లక్ష్యంతో,జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు నూతన ట్యాబ్‌లు,కెమెరాలు పంపిణి చేశారు.ఈరోజు బైంసాలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు ఈ ఆధునిక పరికరాలను ఎస్పీ స్వయంగా అందజేశారు.నిత్యం పో లీసులు నిర్వహించే బ్లూ కోర్ట్స్,100 డయల్ స్పందన,ట్రాఫిక్ చలాన్ల జారీ,రాత్రిపూట తిరిగే నేర అనుమానితుల ధృవీకరణ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ ట్యాబ్‌లు,కెమెరాలు, ఉపయోగపడతాయి.ఈ సందర్భంగా ఎస్పీ డా.జి. జానకి మాట్లాడుతూ,నేటి యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ప్రతి రంగాన్ని శాసిస్తోందని,ముఖ్యంగా ప్రజల భద్రతకు నిత్యం పనిచేస్తున్న పోలీస్ విభాగం కూడా ఈ మార్పులకు అనుగుణంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తోపాటు ఇన్స్పెక్టర్లు గోపీనాథ్,మల్లేష్,ఎస్సైలు అశోక్,మహిళా ఎస్సై పెర్సిస్,ఆశోక్,శ్రీనివాస్,నవనీత్‌రెడ్డి,కృష్ణా రెడ్డి,మహిళా ఎస్సై సుప్రియ,హనుమండ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు..

### ప్రముఖ వైద్యులకు ఫ్రెండ్స్ హెల్పింగ్ సొసైటీ సన్మానం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో డాక్టర్స్ డే వేడుకలు ఉత్సవ్ బ్యాంక్వెట్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి.ఫ్రెండ్స్ హెల్పింగ్ సొసైటీ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులను ఘనంగా సన్మానించారు.ఈ వేడుకకు జిల్లా వైద్య సంఘం (ఐయంఎ) అధ్యక్షుడు డా.మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్యులు అందిస్తున్న సేవలను కొనియాడారు.సమాజానికి వైద్యులు చేస్తున్న కృషి అమూల్యమైనదని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా డా.ఉ.రామకృష్ణ,డా.కృష్ణంరాజు,డా.వేణుగోపాల కృష్ణ,డా.సుహాసిని,డా.సి.సంతోస్,డా.విద్యులతా,డా.వరుణ్,డా.సుజనితా,డా.చంద్రిక,డా.స్వప్న,డా.శ్రావంతి,డా.సచిన్,డా. ప్రియాంక తదితరులతో సహా పలువురు ప్రముఖ వైద్యులు వారందరికీ శీల్డులు అందించి,సమాజ సేవకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు అన్సార్ పాషా,మహిళా అధ్యక్షురాలు శోభారాణితో పాటు సభ్యులు జున్ను అనిల్,భీమయ్య,హరికృష్ణ, పాయం శంకర్,తుమ్మల దేవ్ రావు,ము రాద్,రా జు, రంజిత్,హెర్మోన్,శ్యాం ప్రకాష్,సింగర్ నాగరాజు,మమత,బంటి,టిఎన్‌జీఓ తదతరులు పాల్గొన్నారు.

## కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సమ్మెతో గుణపాఠం చెప్పాలి



**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న అన్ని కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరగబోయే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని కేంద్రానికి గుణపాఠం చెప్పాలని కార్మిక సంఘాల జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఉపరితల గనిలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి కార్మికులు అనేక పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా విభజించి, కార్మికులను కేవలం పని యంత్రాలుగా మార్చి కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని వారు మండిపడ్డారు. 8 గంటల పని దినాలను 12 గంటలుగా మార్చడానికి, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలను మార్చడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ చట్టాల ద్వారా జాతీయ సంపదలైన బొగ్గు గనులను కూడా ప్రైవేటీకరణ చేయడానికి, బ్యాంకింగ్, ఎల్ఐసి, రవాణా తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేలా చట్టాలను రూపొందించారని అన్నారు. భవిష్యత్తులో కార్మికుల మనుగడ కొనసాగాలంటే కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తున్న 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కార్మిక వర్గమంతా కేంద్రాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మిక వర్గమంతా స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు, ఎఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె.బాజీ సైదా, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, జీవన్ జోయల్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, చంద్రశేఖర్, టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండి రమేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఎ.ఒ.కి ఆర్‌టిఐ చట్టాల బుక్ అందజేత..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సమాచార హక్కు చట్టం పరీక్షల కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.వినోద్ ఈ రోజు నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఏ.ఓ) సమాచార హక్కు చట్టాల బుక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం(ఆర్‌టిఐ) ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఆర్‌టిఐ చట్టంపై అవగాహనకల్పించడం,దాని అమలును పర్యవేక్షించడం తమ కమిటీ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## స్థానిక పోరుకు సిద్ధంగా ఉండాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్,మాట్లాడుతూ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లకు బూతు స్థాయి నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు.ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను బూత్ స్థాయి కార్యకర్తల వరకు తీసుకెళ్లాలని అభిదవృద్ధి ధ్యేయంగా ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థలలో మన సత్తాను చాలాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కన్వీనర్లు బూత్ స్థాయి నాయకులు పార్టీ కార్యకర్తలు యువజన నాయకులు బద్దం పోతారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..



**ప్రజాపక్షం/తానూర్ :** గ్రామాలలో ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,బుధవారం మండల కేంద్రమైన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రాను ప్రజలకు సైబర్ నేరాలు పిల్లలపై వాటి ప్రభావం అనే అంశంపై తానూర్ పోలీస్ శాఖ సిబ్బంది.ప్రజలకు అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ సీ ఖాదర్,అమర్నాథ్,మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ విపరీతంగా పెరిగిందని,పిల్లల పై ప్రభావం ఎక్కువగా ఉందని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,కొత్త వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా వారికి వ్యక్తిగత విషయాలు చెప్పకూడదని,ప్రతి ఒక్కరూ హెల్ప్ లైన్ 100ను వినియోగించుకోవాలని,అదేవిధంగా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,వాహనాలు సంబంధించిన సరైన పత్రాలను,తమ వెంట ఉంచుకోవాలని,వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కాన్స్టేబుల్ కిరణ్,సాయినాథ్,గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి..

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని వ్యవసాయ శాఖ ఏడిఐ వీణ మేడం రైతుల తరపున మెయోరండం ఇవ్వడం జరిగినది రైతులు కు ఎరువులు సక్రమంగా రావడం లేదు ప్రైవేట్ వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు.డి.ఏ.పి యూరియా స్టాక్ లేదు సొసైటీలో కూడా స్టాక్ రావట్లేదు దయచేసి రైతుల తరపున వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటరాము విన్నవించారు.ఈ కార్యక్రమంలో రైతులు యువకులు పాల్గొన్నారు.